జైత్ర
మల్టీ స్పెషాలిటీ
హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్, విజయవాడ ‖సంపుటి:1 ‖ సంచిక: 100‖ శుక్రవారం ‖ 4-9-2026 ‖ పేజీలు: 8 ‖ వెల 3/-

04 సెప్టెంబర్ 2026 - శుక్రవారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - వర్ష ఋతువు శ్రావణ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:06 సూర్యాస్తమయం - సా. 6:24 తిథి అష్టమి రా. 12:12ం వరకు తరువాత నవమి సంస్కృత వారం భృగు వాసరః నక్షత్రం రోహిణి రా. 11:01 వరకు తరువాత మృగశిర యోగం హర్షణ మ. 3:38 వరకు కరణం భాలవ మ. 1:19 వరకు కౌలవ రా. 12:12ం వరకు వర్జ్యం మ. 3:32 నుండి సా. 5:02 వరకు దుర్ముహూర్తం ఉ. 8:33 నుండి ఉ. 9:23 వరకు మ. 12:39 నుండి మ. 1:28 వరకు రాహుకాలం ఉ. 10:42 నుండి మ. 12:15 వరకు యమగండం మ. 3:19 నుండి సా. 4:51 వరకు గుళికాకాలం ఉ. 7:38 నుండి ఉ. 9:10 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:30 నుండి తె. 5:18 వరకు అమృత ఘడియలు రా. 8:02 నుండి రా. 9:32 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:50 నుండి మ. 12:39 వరకు గమనిక: "ం" అనగా మ-



## రూ.620 కోట్ల వ్యయంతో నిర్మితమైన

# స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం దిశగా అడుగు

### ఫోటో ప్రదర్శనను పరిశీలించిన సీఎం



హైదరాబాద్ నగర మౌలిక వసతుల అభివృద్ధిలో మరో కీలక ఘట్టంగా చంచల్‌గూడ - సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రజలకు వేగవంతమైన రవాణా సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. ఫ్లైఓవర్ ప్రారంభంతో పాతనగర ప్రాంత ప్రజలకు ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.

హైదరాబాద్, సెప్టెంబర్ 3: రూ.620 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ స్టీల్ ఫ్లైఓవర్ మొత్తం 3.2 కిలోమీటర్ల పొడవుతో రూపొందించబడింది. హైదరాబాద్‌లో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్మించిన ఈ ప్రాజెక్టు నగర రవాణా వ్యవస్థకు గణనీయమైన ఊతమివ్వనుంది. ముఖ్యంగా చంచల్‌గూడ, సంతోష్‌నగర్, నల్గొండ క్రాస్‌రోడ్స్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు (మిగతా 3వ పేజీలో)

## ముగ్గురు బీసీలకు

# పదవులు

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా గద్వాల విజయలక్ష్మి

### 'కుడా' చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణి

### మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా శారద

కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన నేపథ్యంలో... బీసీ వర్గానికి చెందిన ముగ్గురు మహిళలను ప్రాధాన్య స్థానాల్లో ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షురాలిగా కేబినెట్ హోదాలో గద్వాల విజయలక్ష్మిని నియమించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిన్నారెడ్డిని క్రమశిక్షణ చర్య కింద ఈ పదవి నుంచి తొలగించడంతో... ఆ స్థానంలో మున్నూరు కాపు సామాజికవర్గానికి చెందిన విజయలక్ష్మిని నియమించారు.









## పోలీస్ ఉద్యోగాల కోసం

# ఉచిత శిక్షణ

### అభ్యర్థులకు అధ్యయన సామగ్రి పంపిణీ చేసిన మంత్రి సీతక్క

**ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం**

**కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల సాధనకు ప్రత్యేక శిక్షణ**

**విజయం సాధించే వరకు నిరంతరం ప్రయత్నించాలని సూచన**

ములుగు, సెప్టెంబర్ 03:కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు ప్రోత్సాహం అందించేందుకు ములుగు ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి అనసూయ సీతక్క శిక్షణ పొందనున్న అభ్యర్థులకు అధ్యయన సామగ్రిని పంపిణీ చేశారు. ఉద్యోగాల కోసం కృషి చేస్తున్న (మిగతా 3వ పేజీలో)



2

# కొండా సురేఖ బర్తరఫ్‌కు సిఫార్సు

### గవర్నర్‌కు లేఖ పంపిన రేవంత్ రెడ్డి

### రాజీనామాకు నిరాకరించడంతో కీలక నిర్ణయం

### ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి చిన్నారెడ్డి తొలగింపు

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం ం చోటుచేసుకుంది. మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సిఫార్సు చేశారు. ఇందుకు సంబంధించిన లేఖను గవర్నర్‌కు పంపించారు. కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గవర్నర్ ఆమోదం తెలిపిన వెంటనే కొండా సురేఖ మంత్రి పదవి నుంచి అధికారికంగా తప్పుకోనున్నారు. అనంతరం ఆమె ఎమ్మెల్యేగా మాత్రమే కొనసాగనున్నారు. ఇటీవల కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యవహారంపై పార్టీ క్రమశిక్షణ కమిటీ సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.





## భారత్-బెల్జియం రక్షణకి

# మరింత బలం

### బెల్జియం రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ సింగ్ ద్వైపాక్షిక చర్చలు

**రక్షణ రంగంలో సహకార విస్తరణకు అంగీకారం**

**ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భద్రతపై చర్చ**

**పరస్పర విశ్వాసం, గౌరవమే భాగస్వామ్యానికి పునాది**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బెల్జియం రక్షణ మంత్రితో న్యూఢిల్లీలో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించారు. రక్షణ రంగంలో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని (మిగతా 3వ పేజీలో)

## ఏపీఏసీ దేశాలకు విమానయానంలో

# భారత్ మద్దతు

### ఐఏటీఏ ప్రతినిధులతో కేంద్ర మంత్రి కీలక భేటీ

**విమానయాన నైపుణ్యాభివృద్ధిపై చర్చ**

**సుస్థిర విమానయానానికి సహకారం**

**గ్లోబల్ సౌత్ దేశాలకు భారత్ అండ**



ఆసియా–పసిఫిక్ ప్రాంత దేశాలకు విమానయాన రంగంలో నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య నిర్మాణం, సుస్థిర విమానయాన కార్యక్రమాల్లో భారత్ పూర్తి సహకారం అందిస్తుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు తెలిపారు.

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** అంతర్జాతీయ వాయు రవాణా సంఘం ఆసియా–పసిఫిక్ ప్రాంతీయ ఉపాధ్యక్షుడు షెల్డన్ హీ, భారతదేశ డైరెక్టర్ అమితాబ్ ఖోస్లాతో జరిగిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.
(మిగతా 3వ పేజీలో)



## స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో

# ఎదురుదెబ్బ

### రిట్ పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం

### కొలత్తూర్ ఓటమిపై స్టాలిన్ న్యాయపోరాటానికి ఎదురుదెబ్బ

చెన్నై, సెప్టెంబర్ 3: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కే. స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తన సొంత నియోజకవర్గమైన కొలత్తూర్‌లో ఎదురైన ఓటమిని సవాలు చేస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు (మిగతా 3వ పేజీలో)



# బొండా సిద్ధార్థ్ కన్ఫర్మ్..!

### బాబును కలసి బయోడేటా అందజేత.. అభ్యర్థిత్వంపై సానుకూల స్పందన

విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల నగారా త్వరలోనే మోగనుంది. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తన కుమారుడు బొండా సిద్ధార్థను మేయర్ అభ్యర్థిత్వ రేసులోకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కుమారుడు సిద్ధార్థతో కలిసి బొండా ఉమ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

విజయవాడ, సెప్టెంబర్ 4: ఈ భేటీ సందర్భంగా విజయవాడ మేయర్ అభ్యర్థిత్వానికి సంబంధించి బొండా సిద్ధార్థ బయోడే టాను స్వయంగా సీఎం చంద్రబాబుకు బొండా ఉమ అందజే శారు. విద్యావంతుడైన సిద్ధార్థకు ప్రజలకు సేవ చేయాలనే సంక ల్పం ఉందని, నగర పాలనలో యువత భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విజయవా డ సమగ్రాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచే సేందుకు తరువాయి 2 వ పేజీలో..

# నేటి రాశి ఫలాలు

మేషం: చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దూరపు బంధువుల నుండి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. చిన్ననాటి మిత్రులతో గృహమున ఆనందంగా గడుపుతారు. వ్యాపారాలలో నూతన పెట్టుబడులు లభిస్తాయి. నిరుద్యోగులు నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. ఉద్యోగులకు జీతాల విషయంలో శుభవార్తలు అందుతాయి.

వృషభం: వ్యాపారాల్లో ఆశించిన లాభాలు అందుకుంటారు. ఇంటాబయట అనుకూల వాతావరణం ఉంటుంది. ఉద్యోగాలలో అధికారులు అనుగ్రహంతో సమస్యల నుండి బయటపడతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. బంధుమిత్రులతో శుభకార్యాలకు హాజరవుతారు. రాజకీయ ప్రముఖుల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

మిధునం: బంధుమిత్రులతో మాటపట్టింపులు తప్పవు. చేపట్టిన పనులు నెమ్మదిగా సాగుతాయి. స్వల్ప అనారోగ్య సమస్యలు చికాకు పరుస్తాయి. వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. నిరుద్యోగ ప్రయత్నాలు నిరాశ కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి నిరుత్సాహపరుస్తుంది. వృత్తి వ్యాపారాలలో వ్యయ ప్రయాసలు అధికమవుతాయి.

కర్కాటకం: ప్రయాణాల్లో మార్గ అవరోధాలు తప్పవు. ఋణదాతల నుండి ఒత్తిడి అధికమవుతుంది. చేపట్టిన పనులలో జాప్యం కలుగుతుంది. కొందరి ప్రవర్తన వలన మానసిక చికాకులు పెరుగుతాయి. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహ పరుస్తాయి. ఆర్థిక వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. శ్రమతో కానీ పనులు పూర్తి కావు.

సింహం: ఆప్తుల నుంచి వివాదాలకు సంబంధించి కీలక సమాచారం అందుతుంది. సంఘంలో ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. నూతన వాహనం కొనుగోలు చేస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తికరంగా సాగుతాయి. మిత్రులతో విందువినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. చేపట్టిన పనుల్లో కార్యసిద్ధి కలుగుతుంది.

కన్య: ముఖ్యమైన నిర్ణయాలలో మార్పులు చేస్తారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆదాయానికి మించి ఖర్చులు పెరుగుతాయి. దూర ప్రయాణాలు వాయిదా వేయుట మంచిది. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడి తప్పదు. చేపట్టిన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. ఇంటాబయట పని ఒత్తిడి అధికమై సమయానికి నిద్రాహారాలు ఉండవు.

తుల: సమాజంలో గౌరవ మర్యాదలకు లోటుండదు. అనుకున్న వ్యవహారాలు అనుకున్న సమయానికి పూర్తి చేస్తారు. విలువైన వస్తు వాహన లాభాలు పొందుతారు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధికమౌతాయి. కీలక సమయంలో ఆప్తుల సలహాలు తీసుకుని ముందుకు సాగడం మంచిది. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి.

వృశ్చికం: చేపట్టిన వ్యవహారాలలో అవరోధాలు తప్పవు. సోదరులతో స్థిరాస్థి వివాదాలు ఉంటాయి. ఆర్థిక పరిస్థితి నిరాశ కలిగిస్తుంది. ఉద్యోగాలలో రావలసిన అవకాశములు చివరి నిమిషంలో చేజారుతాయి. బంధువులతో అకారణ విభేదాలు కలుగుతాయి. వృత్తి వ్యాపారాలలో శ్రమ తప్ప ఫలితం కనిపించదు.

ధనస్సు: ఆకస్మిక ధనలాభ సూచనలు ఉన్నవి. జీవిత భాగస్వామితో పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. విలువైన వస్తు వాహనాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారాలు మరింత లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగస్తులకు నూతన అవకాశాలు లభిస్తాయి. వ్యాపారమున ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు.

మకరం: ఇంటాబయట మీ మాటకు విలువ పెరుగుతుంది. చేపట్టిన వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. మిత్రుల నుంచి కీలక సమాచారం సేకరిస్తారు. విందు వినోద కార్యక్రమాలకు ఆహ్వానాలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం ఉంటుంది. బంధు మిత్రుల నుండి విలువైన వస్తువులు బహుమతులుగా పొందుతారు.

కుంభం: ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేయటం మంచిది కాదు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. పాత ఋణాలు తీర్చడానికి నూతన ఋణ ప్రయత్నాలు చేస్తారు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి. దైవ చింతన పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి నిరాశ కలిగిస్తుంది.

మీనం: ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. ఆర్థిక పరిస్థితి నిరుత్సాహ పరుస్తుంది. బంధుమిత్రులు కొన్ని విషయాలను మీతో విభేదిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఊహించని సమస్యలు ఉంటాయి. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులలో శ్రమాధిక్యత తప్పదు. కుటుంబ వ్యవహారాలలో తొందరపాటు నిర్ణయాలు చేయటం మంచిది కాదు.



# పోలీస్ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

యువతకు అవసరమైన మార్గదర్శకత్వం, శిక్షణ అందించడం ద్వారా వారి లక్ష్య సాధనకు ప్రభుత్వం తోడ్పడుతోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఉద్యోగ ప్రకటన వెలువడిన వెంటనే జిల్లా ఎస్పీతో చర్చించి ఉచిత శిక్షణ ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లలో సహకరించిన జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. టాస్క్ సహకారంతో ఉచిత శిక్షణ అందించేందుకు ముందుకొచ్చిన శిక్షణ సంస్థ నిర్వాహకులను కూడా ప్రశంసించారు. యువత ఉద్యోగ సాధనలో ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా చూడటమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. పోలీస్ ఉద్యోగాల ఎంపికలో శారీరక ప్రమాణాలు కీలకమని పేర్కొన్న మంత్రి, అభ్యర్థులు చివరి దశలో నిరాశ చెందకుండా ముందుగానే ప్రాథమిక శారీరక కొలతలను పరిశీలించినట్లు తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రక్రియలో అర్హత సాధించిన 250 మంది అభ్యర్థులను శిక్షణకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్కరూ పట్టుదలతో కృషి చేసి ఉద్యోగాలను సాధించాలని ఆకాంక్షించారు. ములుగు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల యువతకు కూడా ఇలాంటి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. మహబూబాబాద్ జిల్లా గంగారం, కొత్తగూడ మండలాల యువత కోసం కూడా శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమైనట్లు చెప్పారు. భూపాలపల్లి జిల్లాలోని నియోజకవర్గ పరిధి గ్రామాల యువతకు కూడా ఇదే తరహా శిక్షణ అందించేందుకు సంబంధిత అధికారులతో చర్చించినట్లు వెల్లడించారు. గతంలో ఉద్యోగ మేళాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం వచ్చిన ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విజయం సాధించే వరకు ప్రయత్నం కొనసాగించాలని మంత్రి సీతక్క యువతకు సూచించారు. రాత పరీక్షల్లో గానీ, శారీరక సామర్థ్య పరీక్షల్లో గానీ ఆశించిన ఫలితం రాకపోతే నిరుత్సాహపడకుండా మళ్లీ ప్రయత్నించాలని చెప్పారు. కుటుంబ బాధ్యతలతో పాటు చదువుకు, శారీరక సాధనకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పోషకాహారం తీసుకుంటూ క్రమశిక్షణతో సాధన చేస్తే లక్ష్యాన్ని చేరుకోవడం సులభమవుతుందని పేర్కొన్నారు. శిక్షణ సమయంలో ఎదురయ్యే సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం కష్టపడి ఉద్యోగం సాధిస్తే భవిష్యత్తులో కుటుంబానికి అండగా నిలవగలరని అభ్యర్థులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, సీఐలు, పోలీస్ సిబ్బంది, అభ్యర్థులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని శిక్షణ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# ముగ్గురు బీసీలకు పదవులు

హైదరాబాద్, సెప్టెంబర్ 3, :

గ్రేటర్ హైదరాబాద్ మేయర్‌గా పనిచేసిన ఈమెను కొన్ని నెలల క్రితం మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమించారు. ఈమె తండ్రి కె.కేశవరావు ప్రభుత్వ సలహాదారుగా, పలు కీలక కమిటీలకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. వరంగల్‌లో కీలకమైన కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కుడా) ఛైర్‌పర్సన్‌గా గుండు సుధారాణిని నియమించారు. పద్మశాలి వర్గానికి చెందిన ఈమె రాజ్యసభ సభ్యురాలిగా, వరంగల్ మేయర్‌గా పని చేశారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి రాజీనామా చేయడంతో.. ఆ స్థానంలో నేరెళ్ల శారదను నియమించారు. గౌడ సామాజికవర్గానికి చెందిన ఈమె కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. అయితే, గతంలో ఉన్న ఛైర్‌పర్సన్ కాలానికి కొనసాగింపు కావడంతో ఏడాదిలోపే పని చేశారు. ఇప్పుడు మళ్లీ ఆమెనే మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమించారు. ముగ్గురు బీసీ మహిళలకు ఈ పదవులు ఇవ్వడం ద్వారా తమ ప్రభుత్వం బలహీనవర్గాలకు తగిన ప్రాధాన్యం ఇస్తోందని చెప్పడానికి ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**సీఎం నమ్మకాన్ని నిలబెట్టుకుంటా: గద్వాల విజయలక్ష్మి**

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షురాలిగా క్యాబినెట్ హోదాతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని.. సీఎం రేవంత్‌రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని గద్వాల విజయలక్ష్మి తెలిపారు. సోనియాగాంధీ, రాహుల్, ఖర్గే, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర మంత్రివర్గానికి గురువారం ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# ..విమానయాన రంగంలో భారత్ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో విమానయాన రంగంలో శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, మానవ వనరుల పెంపు, సాంకేతిక సామర్థ్యాల బలోపేతం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగ అనుభవాన్ని ఆసియా-పసిఫిక్ దేశాలతో పంచుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని రామ్ మోహన్ నాయుడు పేర్కొన్నారు. సుస్థిర విమానయాన అభివృద్ధి కూడా సమావేశంలో ప్రధాన చర్చాంశంగా నిలిచింది. పర్యావరణహిత విధానాలు, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, ఆధునిక సాంకేతికత వినియోగం ద్వారా విమానయాన రంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఇరు పక్షాలు గుర్తించాయి. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సంయుక్త సహకారాన్ని విస్తరించేందుకు అంగీకరించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా భారత్ విశ్వసనీయ భాగస్వామిగా ప్రపంచ వేదికపై నిలుస్తోందని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రపంచ విమానయాన రంగంలో భారత్ కీలక కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు కూడా సహకరించే స్థాయికి చేరుకుందని అన్నారు. ప్రత్యేకంగా గ్లోబల్ సౌత్ దేశాల సామర్థ్యాభివృద్ధికి భారత్ తన అనుభవం, సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణా వనరులను అందించేందుకు కట్టుబడి ఉందని రామ్ మోహన్ నాయుడు స్పష్టం చేశారు. విమానయాన రంగంలో నైపుణ్యాలు పెంపొందించడం ద్వారా ఆ దేశాల అభివృద్ధికి తోడ్పడాలని భారత్ భావిస్తోందన్నారు. భారత్‌ను ప్రపంచ విమానయాన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలు, శిక్షణా కార్యక్రమాలు, సుస్థిర అభివృద్ధి చర్యల ద్వారా విమానయాన రంగంలో కొత్త అవకాశాలు సృష్టించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశం భారత్-ఆసియా పసిఫిక్ దేశాల మధ్య విమానయాన సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలకంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.

# కొండా సురేఖ బర్తరఫ్‌కు సీఎం సిఫార్సు

హైదరాబాద్, సెప్టెంబర్ 3, :

అనంతరం ఆమె నుంచి వివరణ తీసుకుని నివేదికను అధిష్ఠానానికి పంపింది. ఈ నేపథ్యంలో సురేఖను స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని పార్టీ పెద్దలు సూచించినట్లు తెలిసింది. అయితే ఆమె అందుకు అంగీకరించకపోవడంతో బర్తరఫ్ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

**ఢిల్లీలో నాటకీయ పరిణామాలు**

గత రెండు రోజులుగా ఢిల్లీలో జరిగిన పరిణామాలు కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ రేపాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశమైన కొండా సురేఖ తన వాదనలు వినిపించారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయడం సరికాదని, తనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలంటే ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారాన్ని కూడా పరిశీలించాలని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే అధిష్ఠానం చివరకు కఠిన నిర్ణయానికే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలన్న అంశం గత కొంతకాలంగా కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది. ఆమె రాజీనామా చేసేందుకు నిరాకరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి నేరుగా గవర్నర్‌కు లేఖ రాయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో మంత్రి పదవి కొనసాగింపుపై నెలకొన్న అనిశ్చితికి తెరపడినట్లైంది. ఈ పరిణామం తెలంగాణ కాంగ్రెస్‌లో క్రమశిక్షణ అంశంపై పార్టీ అధిష్ఠానం కఠిన వైఖరిని ప్రతిబింబిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు కీలక నియామకాలను ప్రకటించింది. తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి జి. చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నియమించింది. అలాగే తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ కొత్త చైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారదను ప్రభుత్వం నియమించింది. ఇటీవల పార్టీ నేతల మధ్య నెలకొన్న వివాదాల నేపథ్యంలో ఈ మార్పులు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

**తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త చర్చ**

కొండా సురేఖ బర్తరఫ్ అంశం తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త చర్చకు దారితీసింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవన్న సంకేతాన్ని అధిష్ఠానం పంపిందని నేతలు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు కొండా సురేఖ తదుపరి రాజకీయ అడుగులు ఎలా ఉంటాయన్న అంశంపై కూడా ఆసక్తి నెలకొంది. ఆమె భవిష్యత్ వ్యూహం, పార్టీ స్పందనపై రాజకీయ వర్గాలు దృష్టి సారించాయి.

# బొండా సిద్ధార్థ్ కన్ఫర్మ్..!

మొదటి పేజీ తరువాయి

యువ నాయకత్వానికి ఈ ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పిం చాలని విజ్ఞప్తి చేశారు. సిద్ధార్థ అభ్యర్థిత్వంపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న కుటుంబాలకు తగిన గుర్తింపు ఉంటుందని, నగరంలో పార్టీ బలోపేతానికి, ప్రజల్లో ఆదరణ పెంచేలా పనిచేయాలని ఇటీవల కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యవహారంపై పార్టీ క్రమశిక్షణ కమిటీ సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

## స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ

మొదటి పేజీ తరువాయి

కొట్టివేసింది. ఈవీఎంలు, వీవీపాట్ స్లిప్పులను మళ్లీ లెక్కించి ప్రత్యర్థి విజయాన్ని రద్దు చేయాలని కోరుతూ స్టాలిన్ న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పటికీ, ఆయనకు అనుకూలంగా తీర్పు రాలేదు. ఎన్నికల ఫలితాలకు సంబంధించిన వివాదాలను చట్టం నిర్దేశించిన ప్రత్యేక విధానాల ద్వారానే పరిష్కరించాల్సి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. కొలత్తూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో టీవీకే అభ్యర్థి వి.ఎస్. బాబు చేతిలో 8,795 ఓట్ల తేడాతో స్టాలిన్ పరాజయం పాలయ్యారు. ఎన్నికల్లో ఈవీఎంలు, వీవీపాట్‌ల వినియోగంలో అవకతవకలు జరిగాయని, కొన్ని యంత్రాలు అభ్యర్థి పేరును సరిగా గుర్తించడంలో విఫలమ య్యాయని ఆరోపిస్తూ ఆయన తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు.

## రక్షణ సహకారానికి మరింత బలం

(మొదటి పేజీ తరువాయి)

విస్తరించడంతో పాటు భవిష్యత్తులో పరస్పర సహకారాన్ని మరింత పెంచేందుకు అంగీకారం కుదిరింది. సమావేశంలో రక్షణ సహకార సంభాషణలు, ఉన్నతస్థాయి పరస్పర పర్యటనలు, శిక్షణ కార్యక్రమాలు, సామర్థ్యాభివృద్ధి చర్యలను మరింత విస్తరించాలని ఇరు దేశాల మంత్రులు నిర్ణయించారు. రక్షణ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాల మార్పిడి ద్వారా భాగస్వామ్యాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లాలని అభిప్రాయపడ్డారు.



# స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

భావిస్తున్నారు. ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫోటో ప్రదర్శనను ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు రూపకల్పన, నిర్మాణ దశలు, ఇంజినీరింగ్ విశేషాలను ప్రతిబింబించే చిత్రాలను ఆయన ఆసక్తిగా వీక్షించారు. నగర అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న మౌలిక వసతుల ప్రాజెక్టుల పురోగతిపై కూడా అధికారులతో చర్చించారు. అనంతరం ముఖ్యమంత్రి ఓపెన్‌టాప్ జీప్‌లో ఫ్లైఓవర్‌పై ప్రయాణిస్తూ నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనతో కలిసి ప్రయాణించి ప్రాజెక్టు ప్రత్యేకతలను వివరించారు. ఫ్లైఓవర్ ద్వారా నగరంలోని పలు ప్రాంతాల మధ్య అనుసంధానం మెరుగుపడటంతో పాటు వాహనదారులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజహరుద్దీన్, పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, వేమ్ నరేందర్ రెడ్డి, అసదుద్దీన్ ఒవైసీ, రఘువీర్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బలాలా అహ్మద్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ అధికారులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చంచల్‌గూడ -- సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభంతో హైదరాబాద్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత మరోసారి స్పష్టమైంది. నగర ట్రాఫిక్ సమస్యల పరిష్కారంతో పాటు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న ప్రాజెక్టులు హైదరాబాద్‌ను మరింత ఆధునిక నగరంగా తీర్చిదిద్దనున్నాయని ప్రభుత్వం పేర్కొంది.

# శ్వేత సంపాదకీయం

## గురువారం 3-9-2026

# కూతురి రాజకీయ భవితవ్యం కోసమే!

నేడు రాష్ట్ర రాజకీయాలు కొండా ఫ్యామిలీ చుట్టూ తిరుగుతున్నాయి. ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారో.. అధిష్టానం ఎటువైపుగా అడుగులు వేస్తుందో అని ఉత్కంటగా ఎదురు చూస్తున్నారు. కానీ కొండా దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బీసీ వర్గాల్లోని బలం, ప్రజా మద్దతును ఉపయోగించి కూతురికి స్వతంత్ర రాజకీయ వేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది. కొత్త వేదిక ద్వారా ఆమెకు అవకాశం కల్పించాలనే ఆలోచన ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. బీసీల ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం అజెండాగా కొత్త రాజకీయ శక్తిని నిర్మించే ప్రయత్నం కూడా ఈ కోణంలోనే చూడవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొండా సురేఖ రాజీనామా వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. కొండా సురేఖ మంత్రి పదవికి రాజీనామా చెయ్యాలని, లేదంటే పార్టీ నుండి బర్తరఫ్ చేస్తామని పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేయటంతో కొండా కపుల్ రాజకీయ భవితవ్యం గందరగోళంలో పడింది. కూతురు చేసిన వ్యాఖ్యలు కొండా సురేఖ రాజకీయ జీవితాన్ని మార్చేస్తుంది అన్న చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది. చాలా కాలంగా కొండా కపుల్ తమ కుమార్తె పొలిటికల్ ఎంట్రీ కోసం ప్రయత్నం చేస్తున్నారు. గతంలోనూ బీఆర్ఎస్ లో ఉన్న సమయంలో కూడా కొండా సుస్మితకు టికెట్ కావాలని అధిష్టానం మీద ఒత్తిడి తెచ్చారు. కొండా సుస్మిత తన తల్లిదండ్రుల రాజకీయ వారసత్వాన్ని కొనసాగించాలనే ఆలోచనతో పరకాల నియోజకవర్గంపై గంపెడు ఆశలు పెట్టుకుంది. అయితే ఇటీవల సీఎం రేవంత్ పరకాలలో మళ్ళీ టికెట్ రేవూరి ప్రకాష్ రెడ్డికే అని ప్రకటన చేయటంతో సుస్మిత ఆశలమీద నీళ్ళు చల్లినట్టు అయ్యింది. దీంతో పొలిటికల్ ఫ్యూచర్ పైన ఆందోళనలో ఉన్న కొండా సుస్మిత సీఎం రేవంత్ రెడ్డిని తీవ్రస్థాయిలో టార్గెట్ చేశారు. సీఎంపై సుస్మిత చేసిన విమర్శలు పార్టీలో తీవ్ర అలజడి సృష్టించాయి.

దీనితో కొండా సురేఖపై షోకాజ్ నోటీసు, పదవి నుంచి తొలగించాలనే డిమాండ్‌లు వచ్చాయి. అయితే కొండా దంపతులు తమ కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తాము బాధ్యులు కాదని, ఆమె స్వతంత్ర వ్యక్తి అని స్పష్టం చేశారు. వారు కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కానీ కొండా సుస్మిత వ్యాఖ్యలను ఖండించలేదు. ఒకవేళ అదే చేస్తే కూతురికి రాజకీయంగా అనవసరపు ఇబ్బంది వస్తుందని, కూతురి కోసం పోరాటమే చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. కొండా దంపతులు తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బీసీ వర్గాల్లోని బలం, ప్రజా మద్దతును ఉపయోగించి కూతురికి స్వతంత్ర రాజకీయ వేదికను సిద్ధం చేయాలని భావిస్తున్నట్టుగా కూడా చర్చ జరుగుతోంది. కొత్త వేదిక ద్వారా ఆమెకు అవకాశం కల్పించాలనే ఆలోచన ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. బీసీల ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం అజెండాగా కొత్త రాజకీయ శక్తిని నిర్మించే ప్రయత్నం కూడా ఈ కోణంలోనే చూడవచ్చు. తల్లిదండ్రులు తమ బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం తమ పదవి, పార్టీలోని స్థానం, దశాబ్దాలుగా నిర్మించుకున్న రాజకీయ జీవితాన్ని రిస్క్ చేయటం మామూలు విషయం కాదు. కానీ కొండా దంపతులు ఈ రిస్క్ చేశారు. ఏదేమైనా ఎదో ఒక రచ్చతో నిత్యం ప్రజల మధ్యన హాట్ టాపిక్ గా నిలుస్తూ కొత్త రకం ప్రచారానికి తెర తీస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఊపందుకుంటున్నాయి. మంత్రివర్గం నుండి కొండా సురేఖకు ఉద్వాసన పలుకుతున్న క్రమంలో కొండా దంపతుల రాజకీయ భవితవ్యంపైన చర్చ జరుగుతోంది. మొదట నుండి వివాదాస్పదులే అయినప్పటికీ సుదీర్ఘ రాజకీయ అనుభవం, బలమైన కేడర్, వరంగల్ లో బలమైన పట్టు, ఉన్న మంత్రి కొండా సురేఖ, కొండా మురళీ దంపతులు నూతన రాజకీయ శక్తిగా ఆవిర్భవించేందుకు సమాయత్తమవుతున్నారనే వార్తలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్నాయి. బీసీ వర్గాల హక్కులు, ఆత్మగౌరవమే ప్రధాన అజెండాగా వారు ఈ నిర్ణయం తీసుకోబోతున్నారని వారి అనుచరులు, శ్రేయోభిలాషులు చెబుతున్నారు.

రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీ సామాజిక వర్గాల ఆత్మగౌరవ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా వారు వ్యూహ రచన చేస్తున్నారని సమాచారం. 40 ఏళ్ల రాజకీయ అనుభవం, పుష్కలమైన ప్రజా మద్దతు, అంగబలం, ఆర్థిక బలం తమకు అనుకూలంగా ఉన్నాయని కొండా దంపతులు భావిస్తున్నారు. ప్రస్తుతం బీసీ మేధావులు, శ్రేయోభిలాషులు, మద్దతుదారులతో విస్తృత స్థాయిలో సమాలోచనలు కొనసాగుతున్నాయి. కొండా దంపతుల నిర్ణయం బీసీల ఏకీకరణకు ఇది మంచి అవకాశం అని వారి మద్దతుదారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో మెజారిటీ జనాభా ఉన్న బీసీ వర్గాలను ఒకే వేదికపైకి తెచ్చి, వారికి తగిన రాజకీయ ప్రాధాన్యం కల్పించేందుకు ఈ చర్య దోహదపడుతుందని అంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలలో టికెట్లు దక్కక నిరాశలో ఉన్న సమర్థులైన నాయకులకు అవకాశం కల్పించి, వారిని గెలిపించుకునే వ్యూహంతో ముందుకు వెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం. కోదండరామ్, కవిత, తీన్మార్ మల్లన్న వంటి నాయకులు స్వంత వేదికల ద్వారా గుర్తింపు పొందినట్లే, దశాబ్దాలుగా ప్రజాదరణ ఉన్న తాము కూడా స్వతంత్రంగా ముందుకు రావాలనే ఆలోచన కొండా దంపతుల్లో ఉందని వారి సన్నిహితులు చెబుతున్నారు. ప్రకటన అనంతరం నేరుగా ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరి కొండా దంపతులు కొత్త రాజకీయ పార్టీ పెడితే వారి వెంట నడిచేవారు ఎందరు? వారు ఈ ప్రయత్నంలో సక్సెస్ అవుతారా అన్న చర్చ కూడా సాగుతుంది. అయితే, దీనిపై కొండా కుటుంబం నుండి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు.

# జయంతిపురంలో ఎం.ఎస్.ఎం.ఈ. పార్క్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ ప్రారంభోత్సవం నాటికి అన్ని మౌలిక వసతులతో పార్క్‌ను సిద్ధం చేయాలి

### ... జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



జగ్గయ్యపేట: సెప్టెంబర్ 3, 2026: జగ్గయ్యపేట మండలం జయంతిపురంలో ఏర్పాటు చేస్తున్న ఎం.ఎస్.ఎం.ఈ. (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల) పార్క్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఏపీఐఐసీ అధికారులను ఆదేశించారు. గురువారం జగ్గయ్యపేట జయంతిపురంలో నిర్మాణంలో ఉన్న ఎం.ఎస్.ఎం.ఈ. పార్క్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. పార్క్‌లో చేపడుతున్న వివిధ మౌలిక వసతుల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎం.ఎస్.ఎం.ఈ. పార్క్‌లో నిర్మాణంలో ఉన్న అంతర్గత రహదారులు, డ్రెయిన్లు, ఇతర మౌలిక వసతుల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆయా పనుల పురోగతి, నాణ్యత, పూర్తయ్యే సమయం తదితర అంశాలపై ఏపీఐఐసీ ఇంజనీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్క్ ప్రారంభోత్సవానికి ముందే అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ పార్క్ ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అవసరమైన వసతులు కల్పించడంతో పాటు, పారిశ్రామిక అభివృద్ధికి మరింత ప్రోత్సాహం లభించనుంది. పార్క్ ఆవరణలో కొన్నిచోట్ల ఉన్న పొదలు, అనవసరమైన చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పార్క్ మొత్తం ఆవరణను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగో విడత ఎం.ఎస్.ఎం.ఈ. పార్కుల ప్రారంభోత్సవాలను త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో నిర్వహించనున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మన జిల్లాలోని జగ్గయ్యపేట ఎం.ఎస్.ఎం.ఈ. పార్క్‌ను కూడా ప్రారంభించనున్న నేపథ్యంలో, ఇప్పటికే చేపట్టిన అన్ని పనులను వేగవంతం చేసి, ప్రారంభోత్సవం నాటికి పార్క్‌ను అన్ని హంగులతో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పార్క్ నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించి, వివిధ మౌలిక వసతులు, వాటి ఏర్పాటుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జగ్గయ్యపేట ప్రాంతంలో ఎం.ఎస్.ఎం.ఈ. పార్క్ ఏర్పాటుతో స్థానికంగా పారిశ్రామిక కార్యకలాపాలు మరింత అభివృద్ధి చెందడంతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం లభించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పార్క్‌ను నిర్ణీత సమయానికి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో అనిల్ కుమార్, ఏపీఐఐసీ జెడ్.ఎం. బాబ్జి, డిప్యూటీ జెడ్.ఎం.ఇంజనీర్ జి.జ్యోతి, పాల్గొన్నారు.




## సెప్టెంబర్ 5న విజయవాడ "ఏ కన్వెన్షన్ సెంటర్"లో

# రాష్ట్రస్థాయి గురుపూజోత్సవం

### పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### 183 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లకు అవార్డుల ప్రదానం

### .. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

విజయవాడ: సెప్టెంబర్ 3, 2026.

విజయవాడ కేంద్రంగా సెప్టెంబర్ 5వ తేదీన ఏ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ గురువారం కలెక్టరేట్‌లోని ఏపీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుపూజోత్సవ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో, ఘనంగా, ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గురుపూజోత్సవ కార్యక్రమంలో రాష్ట్రం వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఎంపిక చేసిన 183 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లకు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అవార్డులు అందుకోనున్న వారి జాబితాను ముందుగానే సిద్ధంగా ఉంచాలని, జాబితాలోని వరుస క్రమం ప్రకారం ఉపాధ్యాయులు కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవార్డు గ్రహీతలకు కార్యక్రమానికి సంబంధించిన సమాచారం, ఆహ్వానాలు తదితర వివరాలను సకాలంలో అందించి, కార్యక్రమ ప్రాంగణంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గురుపూజోత్సవ కార్యక్రమంలో వందేమాతరం, జనగణమన, మా తెలుగు తల్లి గీతాలాపనకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గీతాలాపన కార్యక్రమం సమయానుకూలంగా, క్రమబద్ధంగా నిర్వహించేలా సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే ముఖ్య అతిథులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, అవార్డు గ్రహీతలు తదితరులకు ఆహ్వాన పత్రాలను సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అతిథుల రాక, కూర్చునే ఏర్పాట్లు, వేదిక నిర్వహణ తదితర అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమ ప్రాంగణంలో అవసరమైన బారికేడింగ్ ఏర్పాట్లను ఆర్‌అండ్‌బీ శాఖ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమ సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, ముందస్తు జాగ్రత్తగా జనరేటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను కార్యక్రమానికి ముందుగానే తనిఖీ చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించే ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మొక్కలు, పచ్చదనంతో అలంకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యక్రమ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య ఏర్పాట్లపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రముఖులు, ఉపాధ్యాయులు, అధికారులు హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రతా ఏర్పాట్లను పోలీస్ శాఖ సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వైద్య శాఖ అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రవాణా శాఖ అధికారులు వాహనాల రాకపోకలు, పార్కింగ్ తదితర అంశాలను సమన్వయంతో నిర్వహించాలని ఆదేశించారు. గురుపూజోత్సవ కార్యక్రమ విజయవంతానికి వివిధ శాఖలకు అప్పగించిన బాధ్యతలను అధికారులు పూర్తి సమన్వయంతో, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి చివరి నిమిషం సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, రాష్ట్రస్థాయి గురుపూజోత్సవానికి విజయవాడ వేదికగా నిలిచేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు, రాజమండ్రి ఆర్జేడీ నాగమణి, డీఆర్వో వెన్నెల శ్రీను, డీఈఓ ఎల్.చంద్రకళ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు ప్రయోజనకరంగా ఉండాలి

**నీటి కుంటల నిర్మాణంతో భూగర్భ జలాల పెంపునకు చర్యలు**

**ఉద్యానవన రైతులు అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం పొందాలి**

**అర్హులైన రైతులు ఉద్యానవన పంటల సాగుకు ముందుకు రావాలి**

**... జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**

జగ్గయ్యపేట: సెప్టెంబర్ 3, 2026.

విబిజి రాంజీ పథకం కింద చేపట్టే పనులు నాణ్యతా ప్రమాణాలతో, రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరే విధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. జగ్గయ్యపేట మండలం జయంతిపురంలో గురువారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ విబిజి రాంజీ పథకం కింద చేపట్టిన వివిధ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తొలుత రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో చేపడుతున్న నీటి కుంటలు (ఫారం పాండ్స్) తవ్వకం పనులను పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత, వాటి వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలపై సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విబిజి రాంజీ పథకం ద్వారా చేపడుతున్న పనులు కేవలం ఉపాధి కల్పనకే పరిమితం కాకుండా రైతులకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ఉండాలన్నారు. పథకం ద్వారా చేపడుతున్న పనులు రైతుల వ్యవసాయ అవసరాలను తీర్చడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు దోహదపడేలా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా నీటి కుంటల నిర్మాణాలు వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసి పట్టుకునే విధంగా ఉండాలని, తద్వారా భూగర్భ జలాల పెంపునకు అవకాశం కల్పించాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వర్షపు నీటిని వృథా కాకుండా ఒడిసి పట్టుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయానికి నీటి లభ్యతను మెరుగుపరచడంతో పాటు భూగర్భ జలాలను రీచార్జ్ చేసే విధంగా నీటి కుంటలను శాస్త్రీయ పద్ధతుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి కుంటల తవ్వకం పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు భవిష్యత్‌లో కూడా ఉపయోగపడేలా నిర్మాణాలను చేపట్టాలని శ్రామికులకు, సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం విబిజి రాంజీ పథకం కింద రైతు తన వ్యవసాయ క్షేత్రంలో 1.80 ఎకరాల విస్తీర్ణంలో నిమ్మ మొక్కలను నాటుతున్న రైతుతో మాట్లాడి పథకం ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా నిమ్మ మొక్కను నాటారు. ఉద్యానవన పంటల సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాలు, పథకం ద్వారా అందుతున్న సహాయాన్ని రైతుకు వివరించారు. విబిజి రాంజీ పథకం కింద ఉద్యానవన పంటలు సాగు చేసుకునే రైతులకు మొక్కల పెంపకానికి అవసరమైన వివిధ పనులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మొక్కలకు గుంతలు తవ్వడం, మొక్కల నిర్వహణ, నీటి వినియోగం తదితర అవసరాలకు సంబంధించి మూడు సంవత్సరాల కాలంలో దశల వారీగా రూ.2.60 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యానవన పంటలతో పాటు రైతులు అంతర పంటలను సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రధాన పంటల మధ్యలో అనువైన అంతర పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఉద్యానవన తోటలు పూర్తిస్థాయిలో దిగుబడికి వచ్చే వరకు అంతర పంటల ద్వారా రైతులకు ఆర్థిక ప్రయోజనం కలిగేలా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు రైతులకు తగిన సూచనలు, సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు ఉద్యానవన పంటల సాగుపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. తక్కువ నీటి వినియోగంతో సైతం మంచి ఆర్థిక ప్రయోజనాలను పొందే అవకాశం ఉద్యానవన పంటల ద్వారా ఉంటుందని తెలిపారు. అర్హులైన రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఉద్యానవన పంటల సాగుకు ముందుకు వస్తే, విబిజి రాంజీ పథకం కింద మొక్కలతో సహా అవసరమైన సహాయాన్ని ఉచితంగా అందించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. విబిజి రాంజీ పథకం ద్వారా రైతులకు అందుతున్న ప్రయోజనాలపై గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన రైతులను గుర్తించి, పథకం ప్రయోజనాలు వారికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రాల్లో చేపట్టే ప్రతి పనీ రైతులకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ఉండాలని, పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో జి.అనీల్ కుమార్, జగ్గయ్యపేట తహసిల్దార్ ఎస్.శిరీష, డ్వామా ఏపీవో కె.రామకృష్ణ, డీఎల్‌డీఓ లక్ష్మీ కుమారి, ఎంపీడీవో అరుణ కుమారి తదితర అధికారులు పాల్గొన్నారు.



**నాంపల్లి సెషన్స్ డివిజన్ పరిధిలోని జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ (DLSA) కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జిగా**

## శ్రీమతి ఎ. శ్రీదేవి బాధ్యతల స్వీకరణ

**జ్యోతి శ్వేత, క్రైమ్ బ్యూరో చీఫ్ అమీర్ హుస్సేన్:**

నాగర్‌కర్నూల్‌లో సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి ఎ. శ్రీదేవి బదిలీపై హైదరాబాద్ నాంపల్లి సెషన్స్ డివిజన్ పరిధిలోని జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ (ఋూూా) కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జిగా నియమితులయ్యారు. ఆమె మంగళవారం నాడు తన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా, జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది శ్రీమతి ఎ. శ్రీదేవిని కలిసి ఆమెకు సాదర స్వాగతం పలికారు మరియు ఆమె కొత్త బాధ్యతలకు శుభాకాంక్షలు తెలిపారు.



జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ ద్వారా ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించడం, విస్తృత స్థాయి న్యాయ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, లోక్ అదాలత్‌ల ద్వారా కేసుల పరిష్కారాన్ని ప్రోత్సహించడం, అలాగే మధ్యవర్తిత్వం మరియు ఇతర న్యాయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే కార్యక్రమాలను అమలు చేయడం వంటి అంశాలపై శ్రీమతి ఎ. శ్రీదేవి కృషి చేయనున్నారు. ఈ ప్రయత్నాలలో న్యాయ సేవా ప్రాధికార సంస్థ అధికారులు మరియు సిబ్బంది ఆమెకు పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు.

# హజ్-2027 యాత్రికులకు వైద్య పరీక్షలు

**ప్రభుత్వ వైద్యాధికారుల ద్వారా మెడికల్ స్క్రీనింగ్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు**

విజయవాడ, సెప్టెంబర్ 2: హజ్-2027 యాత్రకు తాత్కాలికంగా ఎంపికైన యాత్రికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మెడికల్ స్క్రీనింగ్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాష సూచించారు. ఈ మేరకు ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యాన్ కు లిఖితపూర్వకంగా వినతి పత్రం అంద చేసినట్లు ఆయన బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. హజ్ కమిటీ ఆఫ్ ఇండియా జారీ చేసిన 2026 సెప్టెంబర్ 1 తేదీ సర్క్యులర్ నంబర్ 10 ప్రకారం తాత్కాలికంగా ఎంపికైన ప్రతి యాత్రికుడు తప్పనిసరిగా నిర్దేశిత మెడికల్ స్క్రీనింగ్ అండ్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుందన్నారు.

ఈ సర్టిఫికెట్‌ను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రక్షణ శాఖ, ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయంప్రతిపత్తి సంస్థల ఆధ్వర్యంలో అధికారికంగా అనుమతించబడిన ప్రభుత్వ అల్లోపతి వైద్యాధికారి ద్వారా పొందాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు తాత్కాలికంగా ఎంపికైన నేపథ్యంలో, వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, నిర్దేశిత నమూనాలో మెడికల్ స్క్రీనింగ్ అండ్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసేలా అన్ని జిల్లాల జిల్లా వైద్య ఆరోగ్య అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. హజ్ కమిటీ ఆఫ్ ఇండియా నిర్దేశించిన గడువులోగా వైద్య పరీక్షలు పూర్తి చేసి, సర్టిఫికెట్లను పొందేలా చర్యలు తీసుకోవాలని కోరింది.



ఈ సర్టిఫికెట్లను తదుపరి హజ్ కమిటీ ఆఫ్ ఇండియాకు సమర్పించేందుకు, ఆన్‌లైన్ లో అప్‌లోడ్ చేసేందుకు వీలు కల్పించను న్నామని ఆయన చెప్పారు. హజ్ యాత్రి కులు ఎలాంటి ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులోగా వైద్య పరీక్షలు పూర్తి చేసుకుని ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టితో హజ్ యాత్రకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వారి ఆదేశాల మేరకు ఫిట్నెస్ సర్టిఫికెట్లను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అందించాలని ఆయన కోరారు.



రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు శ్రీ బి కాంతారావు జాతీయ ఆహార భద్రతా పథకం అమల్లో భాగంగా రెండవ రోజు ఎన్టీఆర్ జిల్లాలో అధికారం గా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా విజయవాడ రూరల్ నున్న, పూత పాడు సింగ్ నగర్ ప్రాంతాల్లో రేషన్ దుకాణాలు, అంగన్వాడీ కేంద్రాలు మరియు మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరు పై విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ముందుగా నున్న గ్రామంలో రేషన్ షాపు పరిశీలించి లబ్ధిదారులకి త్వరితగతిన ఆహార ధాన్యాలు అందజేయాలని ఆజ్ఞాపించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందుతున్న పోషకాహారం నాణ్యత పై పలు సూచనలు చేశారు. అదేవిధంగా పిల్లల హాజరు పట్టిలో బ్లాంక్స్ లేకుండా ఎప్పటికప్పుడు సమర్థవంతంగా నిర్వహించాలని హెచ్చరించారు.

# పేద వర్గాలకు మెరుగైన వైద్యం అందించాలి

**ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందితే పేదలకు ఆర్థిక భారం తప్పుతుంది**

**కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశా**

జగ్గయ్యపేట: సెప్టెంబరు 3,2024. లిజగ్గయ్యపేట ఏరియా ఆసుపత్రిలో పేదలు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారులి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా జగ్గయ్యపేట ఏరియా ఆసుపత్రిని గురువారం ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలు, సిబ్బంది



పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్, ల్యాబొరేటరీ, ఓపీ విభాగం, ఆబా జనరేషన్స్, వివిధ వార్డులు, ఇతర వైద్య విభాగాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందులు, పరీక్షలు, వైద్యుల అందుబాటు తదితర అంశాలపై ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వైద్య సేవలను సకాలంలో అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రి పనితీరులో క్యూఆర్ స్కాన్ వినియోగం తదితర అంశాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సేవలను సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా వైద్యులతో మాట్లాడుతూ పేద, బలహీన వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించినప్పుడే వారికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ, తగిన వైద్యం అందకపోతే పేదలు తప్పనిసరిగా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని, తద్వారా వారు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి సమర్థవంతమైన, నాణ్యమైన, మానవతా దృక్పథంతో కూడిన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.



# గణేష్ నిమజ్జనానికి హైడ్రా విస్తృత సన్నాహాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 :**
నగరంలో గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు హైడ్రా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. ఇప్పటికే వివిధ శాఖలతో సమ న్వయం చేసుకుంటూ గణపతి విగ్రహాల రవాణాకు ఆటంకాలు కలగకుండా ప్రధాన రహదారుల వెంట చెట్టు కొమ్మల తొలగింపు, మార్గాల పరిశీలన వంటి పనులను వేగవంతం చేసింది. సెప్టెంబర్ 25, 26 తేదీల్లో జరిగే ప్రధాన నిమజ్జనోత్సవాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలను అప్రమత్తం చేసింది. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకల్లో పాల్గొనేలా ముందస్తు చర్యలను అమలు చేస్తోంది. ఓఆర్ఆర్ పరిధి లోని జీహెచ్ఎంసీ, సీఎంసీ ప్రాంతాల్లో 94 చెరువులు, ఎంఎంసీ పరిధిలో 9 చెరువులు కలిపి మొత్తం 103 చెరువుల్లో గణేష్ నిమజ్జనాలు జరగను న్నాయి. ఈ నేపథ్యంలో మూడు మున్సిపల్ కార్పొరేషన్లు సంయు క్తంగా ఏర్పాట్లు చేపట్టాయి. నిమజ్జన కేంద్రాల వద్ద పారిశుధ్యం, రహదారి సౌకర్యాలు, లైటింగ్, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రాంతాల్లో సమగ్ర ప్రణాళికను అమలు చేస్తున్నారు. నిమజ్జనోత్సవాల నిర్వహణ కోసం 51 డీఆర్ఎఫ్ బృందా లను రంగంలోకి దించారు. వీటికి తోడుగా 21 బైక్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహిం చనున్నా యి. నిమజ్జన కేంద్రాల వద్ద ఎలాంటి అత్యవసర పరిస్థి తులు తలెత్తినా వెంటనే స్పందించేలా ఈ బృందా లకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. ట్రాఫిక్ నియంత్ర ణ, భక్తుల రాకపోకలు, రక్షణ చర్యల సమన్వ యానికి ఈ బృందాలు కీలక పాత్ర పోషించనున్నాయి. హైడ్రా కమిష నర్ ఏవీ రంగనాథ్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తూ భక్తుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని అధికా రులను ఆదేశించారు. ముఖ్యంగా సెప్టెంబర్ 25, 26 తేదీల్లో నిమజ్జనాలు భారీ స్థాయిలో జరిగే అవకాశం ఉన్నందు న ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని సూచిం చారు. నిమజ్జన కేంద్రాల వద్ద రక్షణ సిబ్బంది, శిక్షణ పొందిన స్విమ్మర్లు, అవసరమైన పరిక రాలు అందుబా టులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య వివరాల ప్రకా రం మొత్తం 394 మంది గజ ఈతగాళ్లను విధుల్లో నియ మించేందుకు సిద్ధం చేశారు. వీరు నీటిలో మరియు చెరు వుల పరిసర ప్రాంతాల్లో అప్రమత్తంగా విధులు నిర్వ ర్తించనున్నారు.

# ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల భూ సర్వే పనులపై ఉన్నతస్థాయి సమీక్ష





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 03, :**
ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో జరుగుతున్న భూ సర్వే, సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల పురోగతిపై తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్, రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేశ్ కుమార్, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి (రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు) రాజీవ్ గాంధీ హనుమంతు ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు భద్రాద్రి ఐడీఓసీకి చేరుకోగా జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ వారికి సాదర స్వాగతం పలికి పుష్ప మొక్కను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే కార్యక్రమం పురోగతిని సమావేశంలో సవివరంగా సమీక్షించారు. జిల్లాల వారీగా భూ సర్వే పనుల స్థితిగతులు, ఎదురవుతున్న సమస్యలు, పరిష్కార మార్గాలపై అధికారులతో చర్చించారు. భూ రికార్డుల ప్రక్షాళన, భూ యజమానుల హక్కుల పరిరక్షణలో ఈ కార్యక్రమం కీలకమని అధికారులు పేర్కొన్నారు.

సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రక్రియపై కూడా ప్రత్యేకంగా చర్చ జరిగింది. ప్రజలకు భూ హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. సాదా బైనామా సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటిస్తూ అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణ, ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదుల పరిష్కారంపై కూడా సమావేశంలో సమీక్షించారు. గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ రెవెన్యూ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే విధంగా అధికారులు చొరవ చూపాలని పేర్కొన్నారు. భూ రీ-సర్వే పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయడం అత్యంత ప్రాధాన్య అంశమని డి.ఎస్. లోకేశ్ కుమార్ స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నాణ్యత ప్రమాణాలతో పనులు నిర్వహించాలని, ప్రతి దశను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో చేరుకునేలా సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్, భద్రాద్రి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భూ పరిపాలన వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై అధికారులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# ఎంజీఎం ఆసుపత్రిలో ఆధునిక అడిక్షన్ ట్రీట్మెంట్



**వరంగల్, సెప్టెంబర్ 3 :**
మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతను తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఆధునికీకరించిన అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ (ఏటీఎఫ్) కేంద్రాన్ని ప్రారం భించారు. ఈగల్ ఫోర్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా మద్యం, పొగాకు, గంజాయి తదితర మాదకద్రవ్యాలకు బానిసైన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు. యువతను వ్యసనాల బారినుంచి బయటకు తీసుకువచ్చి ఆరోగ్యక రమైన జీవన విధానంలోకి తీసుకురావడమే ఈ కేంద్రం ప్రధాన ఉ ద్దేశమని అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం నేడు సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ప్రధాన సమస్యగా మారిందని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా యువతతో పాటు వారి కుటుం బాలు కూడా ఈ వ్యసనాల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వలు, విక్రయాలపై డ్రగ్స్ కంట్రోల్ బృందాలు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, వ్యసనానికి గురైన వారిని శిక్షించడం మాత్రమే కాకుం డా వారిని సంస్కరించి సమాజంలో తిరిగి నిలబెట్టేం దుకు కూడా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఎంజీఎం ఆసుపత్రిలో అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ చొరవతో ఆసుపత్రి అధికారులు, సిబ్బంది సహకా రంతో ఈ కేంద్రాన్ని మరింత ఆధునిక సౌకర్యా లతో అభివృద్ధి చేశారు. కేంద్రంలో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయడంతో పాటు పడకల సామర్థ్యాన్ని 10 నుంచి 20కు పెంచారు. బాధితులకు సురక్షితమైన, పరిశు భ్రమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కేం ద్రంలో ఇనుప గ్రిల్స్, సీసీటీవీ నిఘా వ్యవస్థలను ఏర్పా టు చేశారు. అలాగే చికిత్స పొందుతున్న వారికి మాన సిక ప్రశాంతత కలిగించేందుకు క్యారమ్ బోర్డు, చెస్ వంటి వినోద సౌకర్యాలను కూడా అందుబాటులో ఉ ంచారు. వ్యసన విముక్తి ప్రక్రియలో శారీరక ఆరోగ్యం తో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధా న్యం ఇస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అనుభవ జ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో బాధితులకు వైద్య చికిత్స, కౌన్సెలింగ్, ప్రత్యేక పునరావాస సేవలు అందించ నున్నారు. మత్తు పదార్థాలకు బానిసైన యువతను తిరిగి సాధారణ, ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్ద డమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని వివరించారు.

# హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు

**ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా**

**సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయస్థానం తీర్పు**

**సూర్యాపేట, సెప్టెంబర్ 3 :**
నాగారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నేరం రుజువు కావడంతో నలుగురు నిందితులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా విధిస్తూ సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మి శారద గురువారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2023 జూలై 13న నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి చెందిన కోమిరే అల్లయ్య (55)పై కొందరు దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన ఆయన చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నాగారం పోలీసులు తొలుత దాడి కేసు నమోదు చేయగా, అల్లయ్య మృతితో దానిని హత్య కేసుగా మార్చారు. అప్పటి నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ కేసును దర్యాప్తు చేసి, ఫణిగిరి గ్రామానికి చెందిన బోనపల్లి నవీన్ అలియాస్ చింటు (ఏ-1), బోనపల్లి నాగరాజు (ఏ-2), వెల్పుల వెంకన్న (ఏ-3), ఈమండ్ల అక్షయ్‌కుమార్ (ఏ-4)లను నిందితులుగా పేర్కొంటూ ఆధారాలు, సాక్ష్యాలతో న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నలుగురిపై నేరం రుజువైనట్లు నిర్ధారించింది. ఐపీసీ సెక్షన్ 302 రెడ్‌విత్ 34 కింద నలుగురికీ జీవిత ఖైదు విధించడంతో పాటు ఒక్కొక్కరు రూ.10 వేల చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశించింది. బాధితుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మణ్ రాథోడ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ, నేరం చేసిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరనడానికి ఈ తీర్పు నిదర్శనమన్నారు.



# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై రైతు గర్జన

**కల్లూరు, సెప్టెంబర్ 03, :**
కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ రైతు గర్జన కార్యక్రమం నిర్వహించారు. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతు సమస్యలపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం నియోజకవర్గంలో రాజకీయంగా చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు మేలు చేసే ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేదని సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేసిందని ఆరోపించారు. వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రైతులు ఎరువులు, విత్తనాలు, సాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చెన్నూరు నుంచి కల్లూరు సెంటర్ వరకు సుమారు 400 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ట్రాక్టర్లతో సాగిన ఈ ప్రదర్శన కల్లూరు ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రైతుల ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతులకు సరైన మద్దతు ధరలు కల్పించడంలోనూ, సాగుకు అవసరమైన సదుపాయాలు అందించడంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతుల సంక్షేమాన్ని విస్మరించిన పాలన వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు.



# బర్తరఫ్ నిర్ణయంపై కొండా సురేఖ ఆవేదన

**హైదరాబాద్, సెప్టెంబర్ 3, :**
మంత్రి పదవి నుంచి తనను తొలగించిన విధానం బాధాకరమని ఎమ్మెల్యే కొండా సురేఖ పేర్కొన్నారు. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బర్తరఫ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో ఉన్నప్పటికీ ఈ విషయాన్ని తనతో పంచుకోలేదని అన్నారు. తనను ఏ కారణంతో పదవి నుంచి తొలగించారో ఇప్పటికీ స్పష్టత లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి తనను తొలగించాలనే ఉద్దేశం లేదని, ముఖ్యమంత్రి పట్టుబట్టడంతోనే ఈ నిర్ణయం జరిగిందని ఆరోపించారు. తనపై కావాలనే కక్ష సాధింపు చర్యలు చేపట్టారని కొండా సురేఖ విమర్శించారు. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలు కష్టపడి పనిచేసిన తనను ఈ విధంగా పక్కనపెట్టడం బాధ కలిగించిందన్నారు. తనను బర్తరఫ్ చేయడంపై సరైన వివరణ ఇవ్వకుండా నిర్ణయం తీసుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. తన అభిప్రాయాలను పార్టీ పెద్దల ముందు ఇప్పటికే వెల్లడించానని, అయినప్పటికీ తన మాటకు ప్రాధాన్యం ఇవ్వలేదని చెప్పారు. రాష్ట్ర కేబినెట్‌లో ఉన్న మంత్రులందరూ సంతృప్తిగా లేరని కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. చాలా మంది తమ మనసులో ఉన్న అసంతృప్తిని బయటపెట్టలేకపోతున్నారని అన్నారు. ధైర్యంగా ముందుకు వచ్చి ప్రజల ముందు వాస్తవాలు చెప్పాలని ఆమె సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై రాష్ట్రవ్యాప్తంగా అసంతృప్తి ఉందని, దానిపై సమీక్ష నిర్వహించి లోపాలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తానే పదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ప్రకటించడం సరైన రాజకీయ సంస్కృతి కాదని ఆమె అభిప్రాయపడ్డారు. భవిష్యత్ ఎన్నికల్లో అభ్యర్థుల గురించి ముందుగానే వ్యాఖ్యానించడం కూడా తగదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీని, ఇందిరా గాంధీని విమర్శించిన పలువురు నేతలకు కూడా పార్టీ పదవులు లభించాయని గుర్తు చేశారు. తన విషయంలో మాత్రం వేరే ప్రమాణాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. కొంతమంది నేతలపై తీవ్ర ఆరోపణలు వచ్చినప్పటికీ వారికి కీలక బాధ్యతలు అప్పగించారని కొండా సురేఖ అన్నారు. తనపై మాత్రం కావాలనే లక్ష్యంగా చేసుకుని చర్యలు తీసుకున్నారని విమర్శించారు. తన కుటుంబ సభ్యుడు సుమంత్‌పై నమోదు చేసిన కేసును ఉపసంహరించుకోవాలని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను కోరారు. కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేసే చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తనను బర్తరఫ్ చేసినట్లు ప్రచారంలో ఉన్న లేఖపై కూడా కొండా సురేఖ సందేహాలు వ్యక్తం చేశారు. ఆ లేఖలో సరైన చిరునామా, అధికారిక సంతకం లేవని పేర్కొన్నారు.

# మాక్స్ స్మార్ట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించిన అమిత్ షా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 03, :**



కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఢిల్లీలోని సాకేత్ ప్రాంతంలో మాక్స్ స్మార్ట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఈ ఆసుపత్రి సంస్థ గత 25 ఏళ్లుగా విశిష్ట సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. కొత్త భవనం ప్రారంభం ఆసుపత్రి సేవా ప్రయాణంలో మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. గత ఏడాది కాలంలోనే ఈ ఆసుపత్రి సంస్థ సుమారు 3.60 లక్షల మందికి అత్యాధునిక వైద్య సేవలను ఉచితంగా అందించిందని అమిత్ షా తెలిపారు. ఈ సేవల విలువ రూ.244 కోట్లకు పైగా ఉంటుందని వెల్లడించారు. సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు వైద్య సేవలు అందించడంలో ఆసుపత్రి నిర్వహణ చూపుతున్న చొరవ ప్రశంసనీయమని అన్నారు. ఆరోగ్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో అత్యాధునిక వైద్య సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. మాక్స్ ఆసుపత్రి కొత్త భవనం ద్వారా మరింత మెరుగైన చికిత్సా సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. దేశంలో ఆరోగ్య సేవల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అమిత్ షా తెలిపారు. ప్రజలకు అందుబాటులో, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ వైద్య సంస్థలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో భాగస్వామ్య విధానం ద్వారా మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. కొత్త భవనంలో అత్యాధునిక వైద్య పరికరాలు, ప్రత్యేక వైద్య విభాగాలు, అధునాతన చికిత్సా సదుపాయాలు అందుబాటులో ఉండనున్నాయి. దీనివల్ల ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. మాక్స్ ఆసుపత్రి సేవా విస్తరణతో మరింత మంది రోగులు ప్రయోజనం పొందే అవకాశం ఉందని అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఇలాంటి సంస్థలు ముందుండి సేవలు అందించడం దేశ ఆరోగ్య రంగ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

# మాక్స్ స్మార్ట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించిన అమిత్ షా

**హైదరాబాద్, సెప్టెంబర్ 3, :**



కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కాప్రా ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, భూ బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజల సమస్యలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, 22-ఏ నిషేధిత జాబితా కారణంగా వేలాది మంది భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏళ్ల తరబడి తమ భూములపై హక్కులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్లు జరగకపోవడం, కొనుగోలు విక్రయాలు నిలిచిపోవడం వల్ల ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు. భూముల సమస్యను రాజకీయ కోణంలో కాకుండా ప్రజా సమస్యగా ప్రభుత్వం పరిగణించాలని ఎమ్మెల్యే కోరారు. అర్హులైన భూ యజమానులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు, భూ బాధితులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సమస్యను ఇకపై వాయిదా వేయకుండా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల ఆస్తి హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. 22-ఏ జాబితాలో చేర్చిన భూముల కారణంగా అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూమి ఉన్నా వినియోగించుకోలేని పరిస్థితి నెలకొనడం బాధాకరమని అన్నారు. ఈ సమస్య వల్ల రైతులు, మధ్యతరగతి కుటుంబాలు, చిన్న భూ యజమానులు ఎక్కువగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. భూములకు సంబంధించిన వివాదాలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలు, రైతులు, భూ బాధితుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. 22-ఏ నిషేధిత భూముల విముక్తి కోసం అవసరమైతే మరిన్ని ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల హక్కులను పరిరక్షించడంలో బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని, భూ బాధితులకు అండగా నిలుస్తుందని తెలిపారు. నిరసన కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మార్వో కార్యాల యంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. 22-ఏ నిషేధిత భూముల సమస్యను అత్యవసరంగా పరిష్కరించి అర్హులైన భూ యజమానులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భూ బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.

# కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈవీఎంల భద్రపరిచివేత

**నారాయణపేట, సెప్టెంబర్ 3, :**



నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు), వీవీప్యాట్లు కట్టుదిట్టమైన భద్రత మధ్య భద్రపరిచినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు. గురువారం త్రైమాసిక తనిఖీలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదామును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రపరిచిన ఈవీఎంలు, వీవీప్యాట్ల పరిస్థితి, భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచిన యంత్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఈవీఎంలు, వీవీప్యాట్లకు సంబంధించిన సీల్స్, నమోదు వివరాలు, భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన యంత్రాల సంరక్షణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. స్ట్రాంగ్‌రూమ్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, పోలీస్ బందోబస్తు, భద్రతా సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించారు. యంత్రా ల భద్రత విషయంలో నిరం తర పర్యవేక్షణ కొనసాగిం చాలని, ప్రతి అంశాన్ని నిబం ధనల ప్రకారం నిర్వహించా లని సూచించారు. భద్రతా వ్యవస్థలు ఎప్పటికప్పుడు సమ ర్థంగా పనిచేసేలా చూడాలని అధికారులకు తెలిపారు. తనిఖీ సందర్భంగా గోదాములోని ఒక ఫైర్ సేఫ్టీ పరికరం కాల పరిమితి ముగిసినట్లు కలెక్టర్ గుర్తించారు. వెంటనే దానిని మార్చాలని సంబంధిత అధికా రులను ఆదేశించగా, అధికారులు అదే సమయంలో కొత్త పరికరాన్ని ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని భద్రతా పరికరాలు పనిచేసే స్థితిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎంలు, వీవీప్యాట్లను అత్యంత భద్రంగా సంరక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. త్రైమాసిక తనిఖీల ద్వారా భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తూ, అవసరమైన మార్పులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రమేష్, ఎన్నికల విభాగం అధికారి జయసుధ, మున్సిపల్ కమిషనర్ శంకర్, సంబంధిత రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహణలో కీలకమైన ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ప్రియాంక సూచించారు.

# ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

**హనుమకొండ, సెప్టెంబర్ 03, :**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా టీపీసీసీ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ కమిటీ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ విజయాలను ప్రజలకు చేరవే యాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయ కులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేంద ర్ రెడ్డి మాట్లాడుతూ, గత పదేళ్లలో జరగని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలోనే ప్రజల కళ్లముందు నిలబెట్టిందని పేర్కొన్నారు. గత పాలనకు, ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు మధ్య స్పష్టమైన తేడా ప్రజలకు కనిపిస్తోందని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే తెలిపారు. వరంగల్ విమానాశ్రయం అభివృ ద్ధి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, మాస్టర్ ప్లాన్ అమలు, విద్యా సంస్థల అభివృద్ధి, కలెక్టరేట్, పాలిటెక్నిక్ కళాశాల, ఐటీఐ కళా శాల అభివృద్ధితో పాటు నగరంలోని ప్రధాన రహదారుల విస్తరణ వంటి అనేక కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నా రు. ఇవన్నీ వరంగల్ భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని చెప్పారు. గత పాలనలో శిలా ఫలకాలు వేయడం, ప్రారంభోత్సవాల పేరుతో హడావుడి చేయడం తప్ప ప్రజలకు కనిపించే స్థాయిలో అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యే విమర్శించారు. తాము మాత్రం కేవలం ప్రకటనల కోసం కాకుండా ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే పనులపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరం గల్ అభివృద్ధికి అవసరమైన నిధులను తీసుకురావడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, సంక్షేమం మరియు మౌలిక సదుపాయాల కల్పన కు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.



# బొల్లారం ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో హనీట్రాప్ కోణం?

**హైదరాబాద్, సెప్టెంబర్ 03, :**

బొల్లారం ఆర్మీ కేంద్రంలో జరిగిన ఆయుధాల చోరీ కేసు దర్యాప్తులో కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటన వెనుక హనీట్రాప్ ఉండొచ్చన్న అనుమానంతో దర్యాప్తు సంస్థలు విచారణను ముమ్మరం చేశాయి. ఆర్మీ సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని కీలక సమాచారాన్ని సేకరించి, ఆ తర్వాత ఆయుధాల చోరీకి పాల్పడ్డారా అనే దిశగా పోలీసులు, కేంద్ర నిఘా సంస్థలు ఆరా తీస్తున్నాయి. మద్రాస్ రెజిమెంట్‌లోని ఆయుధాగారం నుంచి నాలుగు ఏకే-203 రైఫిళ్లు, ఏడు పిస్తోళ్లు, ఒక ఇన్సాస్ రైఫిల్‌తో పాటు వాటికి సంబంధించిన తూటాలను కూడా దుండగులు ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే. ఆయుధాల వివరాలు, భద్రతా ఏర్పాట్లు, నిల్వ ప్రాంతాలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తుల సహకారంతోనే ఈ చోరీ జరిగి ఉండవచ్చని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెజిమెంట్‌లో పనిచేస్తున్న సిబ్బంది మొబైల్ ఫోన్లు, ఫోన్ కాల్ రికార్డులు, కాంటాక్ట్స్, సామాజిక మాధ్యమ ఖాతాల కార్యకలాపాలను కేంద్ర నిఘా బృందాలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇటీవల అనుమానాస్పద వ్యక్తులతో ఎవరైనా సంబంధాలు కొనసాగించారా, సున్నితమైన సమాచారం లీక్ అయిందా అనే అంశాలపై దర్యాప్తు సాగుతోంది. ఇదే సమయంలో ఆర్మీ క్యాంపు సమీపంలోని ఫైరింగ్ రేంజ్ వెనుక గోడ దగ్గర ఒక బకెట్‌లో 160 ఎలక్ట్రికల్ డిటోనేటర్లు లభ్యమవడం కేసులో మరింత ఉత్కంఠ రేపుతోంది. ఆయుధాల చోరీకి, డిటోనేటర్ల లభ్యానికి ఏదైనా సంబంధం ఉందా అనే కోణంలో కూడా అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. ఘటన జరిగి 48 గంటలు గడిచినా ఇప్పటివరకు కీలక ఆధారాలు లభించకపోవడంతో పోలీసులు, ఆర్మీ అధికారులు, కేంద్ర నిఘా సంస్థలు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టాయి. సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాలు, అనుమానితుల కదలికలను విశ్లేషిస్తూ కేసును ఛేదించేందుకు ప్రత్యేక బృందాలు కృషి చేస్తున్నాయి. ఆయుధాల చోరీ వెనుక ఉన్న అసలు ముఠా, వారి ఉద్దేశాలపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.




# బయో-నివేశ్ ప్రారంభించిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 03, :**

కేంద్ర విజ్ఞాన, సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్టార్టప్‌లు, పెట్టుబడిదారులతో సంయుక్త రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశంలో జీవసాంకేతిక ఆవిష్కరణలకు పెట్టుబడులను ప్రోత్సహించి, వాటి విస్తరణకు తోడ్పడే లక్ష్యంతో "బయో-నివేశ్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. జీవసాంకేతిక రంగంలో పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలు వాణిజ్యపరంగా విజయవంతం కావాలంటే పెట్టుబడుల మద్దతు అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో మాట్లాడిన జితేంద్ర సింగ్, ఆవిష్కరణలు మరియు పెట్టుబడులు పరస్పరం ఒకదానికొకటి అనుసంధానమై ఉంటాయని చెప్పారు. పెట్టుబడులు లేకుండా ఆవిష్కరణలు విస్తరించలేవని, అదే సమయంలో నిరంతర ఆవిష్కరణలు లేకుండా పెట్టుబడులు కూడా స్థిరంగా కొనసాగలేవని వ్యాఖ్యానించారు. ఈ రెండు అంశాల సమన్వయంతోనే దేశ ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. భారతదేశంలో జీవసాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ స్థాయిలో పోటీపడే సామర్థ్యం కలిగిన అనేక స్టార్టప్‌లు ఎదుగుతున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. పరిశోధనశాలలలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను పరిశ్రమలతో అనుసంధానం చేయడంలో పెట్టుబడిదారుల పాత్ర కీలకమని అన్నారు.



# భారత్--సీషెల్స్ సంబంధాల బలోపేతంపై ఉపరాష్ట్రపతి చర్చలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3, :**

భారత ఉపరాష్ట్రపతి శ్రీ సి.పీ. రాధాకృష్ణన్ పార్లమెంట్ హౌస్‌లో సీషెల్స్ జాతీయ అసెంబ్లీ స్పీకర్ హెచ్.ఈ. అజారెల్ ఎర్నెస్టా నేతృత్వంలోని పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ప్రజాస్వామ్య విలువల ఆధారంగా ఏర్పడిన భారత్--సీషెల్స్ సంబంధాలు భవిష్యత్తులో మరింత విస్తరించనున్నాయని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. సమావేశంలో ముఖ్యంగా సముద్ర భద్రత, పునరుత్పాదక ఇంధన రంగం, సముద్ర ఆహార ఉత్పత్తుల సహకారం, సామర్థ్యాభివృద్ధి వంటి కీలక అంశాలపై చర్చించారు.

# పాఠశాలలే సృజనాత్మకతకు తొలి వేదికలు





## పిల్లల్లో దాగిన ప్రతిభను వెలికితీయాలి

**తుంగతుర్తి మండల విద్యాధికారి బోయిని లింగయ్య**

**వెలుగుపల్లిలో విద్యార్థులకు సృజనాత్మక సాహిత్య కార్యశాల**

తుంగతుర్తి, సెప్టెంబర్ 3

పిల్లల్లో సహజంగా దాగి ఉన్న సృజనాత్మక శక్తిని గుర్తించి, దానికి సరైన దిశానిర్దేశం చేయాల్సిన బాధ్యత పాఠశాలలు, ఉపాధ్యాయులపై ఉందని తుంగతుర్తి మండల విద్యాధికారి బోయిని లింగయ్య అన్నారు. విద్యార్థులను కేవలం పాఠ్యపుస్తకాలకు, పరీక్షలకు పరిమితం చేయకుండా వారిలోని ఊహాశక్తి, రచనా సామర్థ్యం, కళాత్మక దృష్టిని వెలికితీసే కార్యక్రమాలను పాఠశాల స్థాయి నుంచే ప్రోత్సహించాలని సూచించారు. గురువారం వెలుగుపల్లి ఉన్నత పాఠశాలలో తెలంగాణ సారస్వత పరిషత్, శాంతా వసంతా ట్రస్ట్ సౌజన్యంతో ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన సృజనాత్మక సాహిత్య కార్యశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి. ఉషారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తెలుగు ఉపాధ్యాయుడు శీల అవిలేను సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ లింగయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ అపారమైన శక్తిసామర్థ్యాలు ఉంటాయని, వాటిని గుర్తించి ప్రోత్సహించినప్పుడే వారి వ్యక్తిత్వం వికసిస్తుందన్నారు. కథలు, కవితలు, వ్యాసాలు వంటి సాహిత్య ప్రక్రియలతో విద్యార్థులకు పరిచయం పెంచడం వల్ల భాషపై పట్టు పెరగడంతో పాటు స్వతంత్రంగా ఆలోచించే శక్తి, భావ వ్యక్తీకరణ సామర్థ్యం మెరుగుపడుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశ్నించడం, పరిశీలించడం, ఊహించడం, తమ అనుభవాలను అక్షర రూపంలో వ్యక్తీకరించడం అలవర్చుకోవాలని సూచించారు. ఇటువంటి సాహిత్య కార్యశాలలు గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకురావడానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. కార్యశాలలో ప్రముఖ సాహితీవేత్తలు పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య విద్యార్థులకు బాలల కథా రచనలోని మెలకువలను ఆసక్తికరంగా వివరించారు. కథకు వస్తువును ఎలా ఎంచుకోవాలి, పాత్రలను ఎలా రూపొందించాలి, కథనం–శిల్పం ఎలా ఉండాలి, నేపథ్యాన్ని ఎలా నిర్మించాలి, పాఠకుడిని ఆకట్టుకునేలా ముగింపు ఎలా ఇవ్వాలి వంటి అంశాలను ఉదాహరణలతో వివరించారు. తమ చుట్టూ జరిగే సంఘటనలను నిశితంగా పరిశీలిస్తే ఎన్నో కథా వస్తువులు లభిస్తాయని విద్యార్థులకు సూచించారు. ప్రముఖ బాలసాహితీవేత్త ముక్కామల జానకిరామ్ మాట్లాడుతూ వెలుగుపల్లి పాఠశాల విద్యార్థుల్లో కథా రచన పట్ల కనిపిస్తున్న ఆసక్తి అభినందనీయమన్నారు. చిన్న వయసులోనే చదవడం, రాయడం అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో మంచి రచయితలుగా ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు బాలసాహిత్యం, కథలు, జీవిత చరిత్రలు విస్తృతంగా చదవాలని సూచించారు. కార్యక్రమ సమన్వయకర్త శీల అవిలేను మాట్లాడుతూ సృజనాత్మక సాహిత్య కార్యశాల నిర్వహణకు సహకరించడంతో పాటు విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రశంసాపత్రాలు, పుస్తకాలు పంపించిన సారస్వత పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, డాక్టర్ జుర్రు చెన్నయ్య, గరిపల్లి అశోక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల్లో పఠనాసక్తి, రచనా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యశాలలో సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొని కథా రచనలో శిక్షణ పొందారు. విద్యార్థులు ఉత్సాహంగా కథా రచనలో పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు గొడిశాల వెంకటేశ్వర్లు, పబ్బతి వెంకటేశ్వర్లు, డాక్టర్ యర్ర హరికిషన్, ఆలకుంట్ల లింగయ్య, ఏబెల్ శశి, పాఠశాల ఉపాధ్యాయులు అబ్బయ్య, ఎలిజబెత్, కల్పన, షాహిదా బేగం, నాగయ్య, యాదయ్య, మహబూబ్ అలీ, సీఆర్పీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది శశిధర్‌కు ఐసీఐసీఐ లాంబార్డ్ పురస్కారం

**సుదీర్ఘ న్యాయ సేవలకు గుర్తింపు**

సూర్యాపేట, సెప్టెంబర్ 3 (మన దీపం): ఐసీఐసీఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 25 సంవత్సరాల సేవలను పూర్తి చేసుకున్న సందర్భంగా సూర్యాపేట జిల్లా కోర్టులో సంస్థకు లీగల్ కౌన్సిల్‌గా సుదీర్ఘకాలంగా విశిష్ట సేవలు అందిస్తున్న సీనియర్ న్యాయవాది జె. శశిధర్‌ను పురస్కారంతో సత్కరించారు. గురువారం సూర్యాపేటలోని సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఐసీఐసీఐ లాంబార్డ్ తెలంగాణ రాష్ట్ర లీగల్ హెడ్ శశాంక్ చేతుల మీదుగా శశిధర్ పురస్కారాన్ని అందుకున్నారు. సంస్థకు న్యాయపరంగా అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ గౌరవం లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హసేన్, యువ న్యాయవాది భూక్య సోమన్న, ఐసీఐసీఐ లాంబార్డ్ అసిస్టెంట్ మేనేజర్ కె. సుధ తదితరులు శశిధర్‌ను అభినందించారు.





## ఆదర్శ ఉపాధ్యాయులు ఆర్. ధర్మారెడ్డి కన్నుమూత

**పదవీ విరమణ తర్వాత కూడా విద్యారంగ సేవల్లో చురుకైన పాత్ర**

హైదరాబాద్, సెప్టెంబర్ 3 (మన దీపం): ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సహాయోపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా, పాఠశాలల పర్యవేక్షణ అధికారిగా సేవలందించి ఆదర్శ ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందిన కందగట్ల గ్రామవాసి ఆర్. ధర్మారెడ్డి గురువారం హైదరాబాద్‌లో కన్నుమూశారు. నల్లగొండ జిల్లాలో మూడు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో సేవలందించిన ధర్మారెడ్డి, విద్యార్థుల అభ్యున్నతితో పాటు పాఠశాలల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. పదవీ విరమణ అనంతరం కూడా విద్యా, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పలువురికి మార్గదర్శకంగా నిలిచారు. ధర్మారెడ్డి భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌రెడ్డి మామగారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, విద్యాశాఖకు చెందిన అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సహచర ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్థివదేహాన్ని స్వగ్రామమైన కందగట్లకు తరలించనున్నట్లు కుటుంబ వర్గాలు తెలిపాయి.

# వెయ్యి రోజుల పాలనలో సంక్షేమానికి పెద్దపీట

**ఆర్థిక క్రమశిక్షణతోనే అభివృద్ధి.. ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు**

**బీఆర్ఎస్ అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మరు:**

**పటేల్ రమేష్‌రెడ్డి**

సూర్యాపేట, సెప్టెంబర్ 3




ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసి ప్రజలకు మెరుగైన పాలన అందించిందని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కుటుంబ పాలన నుంచి తెలంగాణకు విముక్తి లభించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంపై భారీ అప్పుల భారం మోపిందని ఆరోపించిన ఆయన, వాటిని చెల్లిస్తూనే ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ సంక్షేమ పథకాలను కొనసాగించడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 90 శాతం అమలు చేసిందని, మిగిలిన హామీలను కూడా త్వరలోనే నెరవేరుస్తుందని తెలిపారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్‌తో పాటు వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తోందన్నారు. గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పేదలకు సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు సామాన్య కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగ యువతకు తగిన అవకాశాలు కల్పించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 72 వేల ఉద్యోగాల నియామకాలు చేపట్టడంతో పాటు మరో 7,427 పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2,500 కోట్లతో 5.18 లక్షల మంది రోగులకు వైద్య సహాయం అందించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు వెయ్యి రోజుల పాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నారని రమేష్‌రెడ్డి అన్నారు. అయితే బీఆర్ఎస్ నాయకులు 'విద్రోహ దినం', 'చీకటి పాలన' అంటూ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని, ప్రతిపక్షాల దుష్ప్రచారానికి తగిన సమాధానం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీవుల్లా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, నాయకులు బైరబోయిన శ్రీనివాస్, పాలగాని కృష్ణ, తండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై విజయోత్సవ ర్యాలీ

**చిలుకూరులో టపాసులు, డీజే సౌండ్స్‌తో సంబరాలు**

చిలుకూరు, సెప్టెంబర్ 3

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం చిలుకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీత వెంకన్న, ప్రధాన కార్యదర్శి పిండ్రాతి హనుమంతరావు పిలుపు మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై డీజే సౌండ్స్‌తో ర్యాలీ నిర్వహించి, టపాసులు పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొంటోందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వానికి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. ఇదే ప్రజాభిమానంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పదేళ్లపాటు అధికారంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.



## ఆచార్యులగూడెంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ**

చిలుకూరు, సెప్టెంబర్ 3

మండల పరిధిలోని ఆచార్యులగూడెం గ్రామంలో గురువారం ముత్యాలమ్మ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ముత్యాలమ్మ ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు

**ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా**

**సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయస్థానం తీర్పు**

సూర్యాపేట, సెప్టెంబర్ 3

నాగారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నేరం రుజువు కావడంతో నలుగురు నిందితులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా విధిస్తూ సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మి శారద గురువారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2023 జూలై 13న నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి చెందిన కోమిరే అల్లయ్య (55)పై కొందరు దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన ఆయన చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నాగారం పోలీసులు తొలుత దాడి కేసు నమోదు చేయగా, అల్లయ్య మృతితో దానిని హత్య కేసుగా మార్చారు. అప్పటి నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ కేసును దర్యాప్తు చేసి, ఫణిగిరి గ్రామానికి చెందిన బోనపల్లి నవీన్ అలియాస్ చింటు (ఏ–1), బోనపల్లి నాగరాజు (ఏ–2), వెల్పుల వెంకన్న (ఏ–3), ఈమండ్ల అక్షయ్‌కుమార్ (ఏ–4)లను నిందితులుగా పేర్కొంటూ ఆధారాలు, సాక్ష్యాలతో న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నలుగురిపై నేరం రుజువైనట్లు నిర్ధారించింది. ఐపీసీ సెక్షన్ 302 రెడ్‌విత్ 34 కింద నలుగురికీ జీవిత ఖైదు విధించడంతో పాటు ఒక్కొక్కరు రూ.10 వేల చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశించింది. బాధితుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మణ్ రాథోడ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ, నేరం చేసిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరనడానికి ఈ తీర్పు నిదర్శనమన్నారు. కేసుల దర్యాప్తులో నాణ్యతను పెంచడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పటిష్టమైన ఆధారాలు, సాక్ష్యాలను సేకరిస్తున్నామని తెలిపారు. నేరాలకు పాల్పడిన వారు ఏనాటికైనా చట్టపరమైన శిక్షను ఎదుర్కోవాల్సిందేనని హెచ్చరించారు. కేసు దర్యాప్తు చేసిన అప్పటి సీఐ శివశంకర్, కోర్టు లైజన్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ యాదగిరితో పాటు న్యాయస్థానంతో సమన్వయం చేసిన ప్రస్తుత నాగారం ఎస్సై చిరంజీవి, సీఐ నాగేశ్వరరావు, సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్‌ను ఉన్నతాధికారులు అభినందించారు.






## యువతను నవ్వించే రోమాంచకం

హైదరాబాద్, సెప్టెంబర్ 03 :

అగ్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పణలో, ఆయన సోదరుడు ప్రణయ్ రెడ్డి వంగా నిర్మించిన 'రోమాంచకం' చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సుమంత్ ప్రభాస్, అనంతిక సనీల్ కుమార్ జంటగా నటించిన ఈ చిత్రానికి వేణుగోపాల్ రెడ్డి దర్శకత్వం వహించారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ అంశాలను కలిపి రూపొందించిన ఈ సినిమా ప్రధానంగా యువతను లక్ష్యంగా చేసుకుంది. విడుదలకు ముందే ప్రభాస్ ప్రమోషన్స్‌లో పాల్గొనడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది.కథ ఏంటంటే.. అన్వేష్ తన స్నేహితులతో కలిసి ఓ కొత్త సంస్థను ప్రారంభించాలని ప్రయత్నిస్తుంటాడు. ఈ క్రమంలో డేటింగ్ అనువర్తనం ద్వారా చెన్నైకి చెందిన మైథిలి పరిచయం అవుతుంది. కొద్ది రోజులకే ఇద్దరి మధ్య ప్రేమ మొదలవుతుంది. మైథిలి పుట్టినరోజు సందర్భంగా ఆమెకు సర్‌ప్రైజ్ ఇవ్వాలని అన్వేష్ చెన్నై వెళ్తాడు. అయితే అక్కడ అతడికి ఊహించని పరిణామం ఎదురవుతుంది. మైథిలి అతడిని కలవడానికి నిరాకరించడంతో పాటు ఫోన్ ఆపేసి, సామాజిక మాధ్యమాల్లో అతడిని దూరం చేస్తుంది. కొంతకాలం తర్వాత మైథిలి అనూహ్యంగా అన్వేష్‌కు ఫోన్ చేసి హైదరాబాద్‌కు వస్తున్నట్లు చెబుతుంది. ఆమెకు తన సొంత నివాసమని చెప్పి ఓ స్నేహితుడి ఇంట్లో ఆశ్రయం కల్పిస్తాడు అన్వేష్. అయితే అతడికి చెప్పకుండా మైథిలి అక్కడి నుంచి వెళ్లిపోతుంది.

## దేశంలో నంబర్ వన్ రష్మిక!

హైదరాబాద్, సెప్టెంబర్ 03 :

జాతీయ స్థాయిలో రష్మిక మందన్న మరో అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రముఖ జాతీయ పత్రిక 'ఇండియా టుడే' దేశంలోని అగ్ర కథానాయికల జాబితాలో రష్మికకు మొదటి స్థానం కల్పించినట్లు సమాచారం. ఆమెను 'కొత్త జాతీయ తార'గా అభివర్ణిస్తూ ప్రత్యేక కథనాన్ని ప్రచురించినట్లు తెలుస్తోంది. వరుస విజయాలతో రష్మిక తన పాన్ ఇండియా స్థాయిని మరింత పెంచుకున్నారు. 'పుష్ప: ది రైజ్', 'యానిమల్', 'పుష్ప-2: ది రూల్', 'ఛావా' వంటి చిత్రాలతో దక్షిణాది నుంచి ఉత్తరాది వరకు భారీగా అభిమానులను సంపాదించుకున్నారు. విభిన్న భాషల్లో నటిస్తూ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడమే కాకుండా, కథానాయికగా తన మార్కెట్ స్థాయిని కూడా పెంచుకున్నారని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇండియా టుడే జాబితాలో దీపికా పదుకోన్, శ్రద్ధా కపూర్, అలియా భట్, సాయి పల్లవి వంటి ప్రముఖ కథానాయికలను వెనక్కి నెట్టి రష్మిక అగ్రస్థానంలో నిలిచినట్లు సమాచారం. దీంతో ఆమెకు దక్కిన ఈ గుర్తింపు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.





## శ్రీముఖి మాస్ డ్యాన్స్.. వైరల్!

హైదరాబాద్, సెప్టెంబర్ 03 :

తెలంగాణ జానపద గీతం 'యేషనాగుల కట్టమీద' ప్రస్తుతం సామాజిక మాధ్యమాలను ఊపేస్తోంది. ఎన్నో ఏళ్ల క్రితం విడుదలైన ఈ పాటను నేచురల్ స్టార్ నాని నటిస్తున్న 'ది ప్యారడైజ్' చిత్రంలో కొత్తగా ఉపయోగించడంతో మరోసారి భారీగా ఆదరణ లభిస్తోంది. కొద్ది రోజుల క్రితం విడుదలైన ఈ పాట ఇప్పటికే యూట్యూబ్‌తో పాటు వివిధ సామాజిక మాధ్యమాల్లో ట్రెండింగ్‌లో కొనసాగుతోంది. తెలంగాణ జానపద పదాలు, మాస్ బాణీ, ఉత్సాహభరితమైన నృత్యాలతో పాటకు మరింత క్రేజ్ వచ్చింది. సినిమాలో నాని, కీర్తి సురేష్ వేసిన ఉత్సాహభరితమైన స్టెప్పులు పాటకు మరింత హైప్ తీసుకొచ్చాయి. పాట విడుదలైన కొద్దిరోజుల్లోనే అనేక మంది అభిమానులు, నెటిజన్లు దీనికి సంబంధించిన నృత్య వీడియోలను రూపొందించి సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటున్నారు. సామాన్యుల నుంచి ప్రముఖుల వరకు చాలామంది ఈ పాటకు స్టెప్పులేస్తుండగా.. తాజాగా ప్రముఖ వ్యాఖ్యాత శ్రీముఖి కూడా ఈ జాబితాలో చేరింది. వ్యాయామశాలలోనే 'యేషనాగుల కట్టమీద' పాటకు తనదైన శైలిలో నృత్యం చేసి ఆకట్టుకుంది. తెలుపు రంగు టీషర్ట్, నీలం రంగు చిన్న దుస్తులతో కనిపించిన శ్రీముఖి.. జుట్టును పోనీటైల్‌గా కట్టుకుని పాటకు తగ్గట్టుగా ఉత్సాహభరితమైన స్టెప్పులతో సందడి చేసింది. ఈ నృత్య వీడియోను 'సెప్టెంబర్ ఎనర్జీ' అంటూ శ్రీముఖి తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచుకుంది. వీడియో బయటకు వచ్చిన కొద్దిసేపటికే వైరల్‌గా మారింది. శ్రీముఖి నృత్యాన్ని చూసిన నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆమె ఉత్సాహం, నృత్యం పాటలోని మాస్ బాణీకి సరిగ్గా సరిపోయాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. శ్రీముఖి ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై ప్రముఖ వ్యాఖ్యాతగా కొనసాగుతోంది. వివిధ వినోద కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. 'ఆదివారం విత్ స్టార్ మా పరివారం' కార్యక్రమంతో పాటు ఇటీవల 'బిగ్‌బాస్ అగ్ని పరీక్ష' రెండో సీజన్‌కు కూడా వ్యాఖ్యాతగా వ్యవహరించింది. టెలివిజన్ కార్యక్రమాలతో పాటు సినిమా వేడుకలు, ప్రత్యేక కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ బిజీగా ఉంది. అప్పుడప్పుడు సినిమాల్లోనూ నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది.





## రూ.200 కోట్ల క్లబ్‌లో ఆవారాపన్-2

ఇమ్రాన్ హష్మి, దిశా పటానీ జంటగా దర్శకుడు నితిన్ కక్కర్ తెరకెక్కించిన యాక్షన్ గూఢచారి నేపథ్యంలో రూపొందిన చిత్రం 'ఆవారాపన్-2' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం భారీ వసూళ్లను సాధిస్తూ రూ. 200 కోట్ల మార్కును దాటినట్లు చిత్ర బృందం తెలిపింది. దీంతో చిత్ర యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది. సినిమాకు లభిస్తున్న ప్రేక్షకాదరణపై కథానాయిక దిశా పటానీ సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. ప్రేక్షకులు ఎప్పటికీ గుర్తుంచుకునేలా ఒక అద్భుతమైన కథను అందించే ఈ ప్రయాణంలో భాగం కావడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా ఇంత మంచి మనసున్న వ్యక్తులతో కలిసి పనిచేసే అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. 'ఆవారాపన్-2' చిత్ర బృందంలో భాగం కావడం తనకు ఎంతో గౌరవంగా ఉందని దిశా తెలిపారు. సినిమాపై ప్రేక్షకులు చూపిస్తున్న అపారమైన ప్రేమకు ఎప్పటికీ కృతజ్ఞురాలినై ఉంటానని పేర్కొన్నారు. ఈ స్థాయిలో ప్రేక్షకుల ఆదరణ లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాల తర్వాత ఘన విజయం2007లో మోహిత్ సూరి దర్శకత్వంలో ఇమ్రాన్ హష్మి, శ్రియా శరణ్ జంటగా 'ఆవారాపన్' చిత్రం తెరకెక్కింది. సుమారు రూ. 18 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా అప్పట్లో దాదాపు రూ. 12 కోట్ల వసూళ్లకే పరిమితమై ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. అయితే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత వచ్చిన 'ఆవారాపన్-2' మాత్రం అందుకు పూర్తి భిన్నంగా భారీ విజయాన్ని అందుకుంటోంది. తొలి భాగంతో పోలిస్తే సీక్వెల్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన రావడం, కథ, యాక్షన్ అంశాలతో పాటు నటీనటుల ప్రదర్శనకు ప్రశంసలు లభించడం సినిమాకు కలిసొచ్చిన అంశాలుగా చిత్ర వర్గాలు చెబుతున్నాయి. రూ. 200 కోట్లకు పైగా వసూళ్లు సాధించడంతో చిత్ర బృందం మరింత ఉత్సాహంగా ఉంది.



## పవన్ 'పంజా'కు మళ్లీ జోష్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు ప్రత్యేక కానుకగా 'పంజా' చిత్రాన్ని మరోసారి థియేటర్లలో విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో థియేటర్లలో ఈ గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో తెరకెక్కిన యాక్షన్ చిత్రాన్ని అభిమానులు సందడి చేస్తూ వీక్షించారు. 011లో విడుదలైన 'పంజా' చిత్రం అప్పట్లో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. అయితే కాలక్రమంలో ఈ చిత్రం ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. పవన్ కల్యాణ్ శైలిష్టమైన నటన, యాక్షన్ సన్నివేశాలు, పాత్ర చిత్రణ, సంగీతం వంటి అంశాలు అభిమానులను ఆకట్టుకోవడంతో ఈ సినిమా క్రమంగా ప్రత్యేక అభిమాన వర్గాన్ని సంపాదించుకుంది.పవన్ కల్యాణ్ పుట్టినరోజు సెప్టెంబర్ 2ను పురస్కరించుకుని చిత్రాన్ని మళ్లీ విడుదల చేయడంతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. అనేక ప్రాంతాల్లో అభిమానులు థియేటర్ల వద్ద సందడి చేస్తూ, పవన్ కల్యాణ్ పేరుతో నినాదాలు చేస్తూ సినిమాను ఆస్వాదించారు.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948,** Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467